# మనం

# మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల, నారాయణ పేట, వనపర్తి

ఆదివారం । 14 । సెప్టెంబర్ । 2025 పేజీలు: 8






## విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేసే వ్యక్తి ఉపాధ్యాయుడు

2

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

## గ్రూప్-1 పరీక్ష రద్దు చేయాలి

-నైతిక బాధ్యత వహిస్తూ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ రాజీనామా చేయాలి

-జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్వీ నాయకులు, నిరుద్యోగుల నిరసన

-ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

2






# విద్యే విజయానికి పునాది

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి వెల్ఫేర్ ఫండ్కు రూ.10 లక్షల విరాళం ప్రకటించిన ఎమ్మెల్యే

మహబూబ్ నగర్, సెప్టెంబర్ 13 (మనం న్యూస్ ): జిల్లా కేంద్రంలోని ఎఎస్ఎన్ ఫంక్షన్ హాల్లో, తెలంగాణ రికగ్నిషన్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ( టిఆర్ఎస్ ఏంఏ) ఆధ్వర్యంలో 'ఆచార్య దేవోభవ' కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, 'ఎవరైనా తమ జీవితంలో విజయం సాధించాలంటే విద్య అనేది అత్యంత కీలకమైన అంశం' అని అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులు మరియు కరస్పాండెంట్లకు పురస్కారాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ: ప్రైవేటు విద్యాసంస్థలు 65% మంది విద్యార్థులకు విద్య అందిస్తున్నాయని, వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత సమాజంపై ఉందని తెలిపారు. మహబూబ్ నగర్ను విద్యా హబ్గా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని

-మిగతా 2లో





# జిల్లా వ్యాప్తంగా దంచి కొడుతున్న వానలు

- మన్నె వారి పల్లి గ్రామ సమీపంలో ప్రధాన రహదారికి రాకపోకలు బంద్...

- చెరువులు... కుంటలు జలకల...

నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా శుక్రవారం రాత్రి నుండి అక్కడక్కడ భారీ నుండి అతి భారీ వర్షాలు పడడంతో ప్రధాన రహదారుల వెంట వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. కొల్లాపూర్ నియోజక వర్గంలోని పెద్దకొత్తపల్లి 23.0, కోడేరు 48.8, కొల్లాపూర్ 90.4, పెంట్లవెల్లి 6.4 వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. కల్వకుర్తి నియోజకవర్గం లో వెల్దండలో 8.0, కల్వకుర్తి 2.5, అచ్చంపేట నియోజకవర్గంలోని పదర మండలంలో 4.5, వంకేశ్వరం 14.0, అమ్రాబాద్ మండల కేంద్రంలో 16. 5, వటవలపల్లిలో 3.3, సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయినట్లు అధికారుల నమూనా ద్వారా తెలిసింది. అదేవిధంగా మరికొన్నిచోట్ల పైన చూపించిన పట్టిక ప్రకారం వర్షపాతం

-మిగతా 2లో

# జిల్లా వ్యాప్తంగా దంచి కొడుతున్న వానలు

**మొదటి పేజీ తరువాయి**

నమోదు అయ్యిందని అధికారులు తెలిపారు.

**సిద్దాపూర్ – దేవరకొండ కు రాకపోకలు బంద్...**

అచ్చంపేట మండల పరిధిలోని మన్నె వారి పల్లి సమీపంలో ఉన్న దిండి వాగు ఉధృతంగా ప్రవహించడం పట్ల సిద్దాపూర్, దేవరకొండ ప్రధాన రహదారిన వాహనాల రాకపోకలు ఆగిపోయాయి. ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తుండడం పట్ల జిల్లాలో అక్కడక్కడ ప్రధాన చెరువులు, కుంటలు పొంగి, పొర్లి వరద నీరు దిగువ ప్రాంతాలకు ప్రవహిస్తుంది. జిల్లాలోని ఎక్కడ చూసినా ప్రధాన రహదారులు అంతా చిత్రచిత్తడిగా మారిపోయాయి. నల్లమల అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో గత రెండు రోజుల నుండి కుండపోత వర్షం రాత్రి వేళలో పడం పట్ల చంద్ర సాగర్ చెరువు పూర్తిస్థాయి నీటిమట్టం కావడం పట్ల అనుగుద్వారా నీరు ప్రవహిస్తుంది. డిండి ఆయకట్ట వరద నీరు ఎగువ ప్రాంతాల నుండి రావడం పట్ల పొంగి ప్రవహిస్తుంది. ఈ దృశ్యాలను చూడడానికి ప్రజలకు తండోపతండాలుగా తరలివస్తున్నారు. భారీగా పడుతున్నావ్ వర్షాల కారణంగా అధికారులు ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ, పలు సలహాలు సూచనలు అందిస్తున్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేసే వ్యక్తి ఉపాధ్యాయుడు

**– ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ**

అచ్చంపేట సెప్టెంబర్ 13(మనం న్యూస్): గురువు ఒకసాటి ఎవరూ ఎవరు లేరు, గురువే సమాజానికి మార్గదర్శంగా ఆ పని చేస్తారు అనే భావనతో ఉంటుంది. మాజీ రాష్ట్రపతి స్వర్గీయులు సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినం సెప్టెంబర్ మాసంలో ఉండడంతో ఆయన జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం భారతదేశంలో పాఠశాలల్లో గ్రామాల్లో కొనసాగుతూ ఉంటుంది. అదేవిధంగా అచ్చంపేట నియోజకవర్గం లోని ప్రైవేట్ ఉపాధ్యాయుల సంగం ఆధ్వర్యంలో బి కే ప్యాలస్ ఫంక్షన్ హాల్ యందు ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ ఈ ప్రపంచంలోనే గురువుకు ఎవరు సాటిలేరని గురువు కేవలం అక్షరాలు నేర్పే వారు కాదని మానవ జీవితాలకు సరైన మార్గాన్ని చూపించే వారిని ఉపాధ్యాయులు ఉన్న సవాలను అధిగమించి విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తున్నారని వారి నిబంధనను అంకితగా ప్రశంసించారు. అదేవిధంగా ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు దిటుగా పని చేస్తున్నారని అదేవిధంగా ఈ సందర్భంగా ఉపాధ్యాయులను సత్కరించినందుకు ఎంతో సంతోషంగా ఉందని ప్రతి ఉపాధ్యాయునికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాల జిల్లా గ్రంథాలయ సమస్త చైర్మన్ రాజేందర్ అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు తదితరులు పాల్గొనడం జరిగింది.





# విద్యే విజయానికి పునాది

**మొదటి పేజీ తరువాయి**

అన్నారు. పాలమూరు యూనివర్సిటీ, ఐఐఐటి, ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీలు ఈ జిల్లాకు తెచ్చిన అభివృద్ధికి నిదర్శనమని చెప్పారు.

రానున్న 10 ఏళ్లలో సుమారు 10,000 మంది విద్యార్థులు ఇంజినీరింగ్ పూర్తి చేయనున్నట్లు, వారి కోసం ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యేకంగా విద్యా రంగానికి వెల్ఫేర్ ఫండ్ ఏర్పాటు చేయాలని సూచించిన ఎమ్మెల్యే, ఉపాధ్యాయులు నెలక్కు 250 యాజమాన్యం కూడా అదే మొత్తాన్ని చెల్లించాలని సూచించారు. ఈ విధంగా వచ్చే ఐదు సంవత్సరాల్లో సుమార్కు 13 కోట్లు వెల్ఫేర్ ఫండ్గా సమకూరే అవకాశం ఉందని పేర్కొన్నారు. తనవంతుగా రూ.10 లక్షల విరాళం




టీఆర్ఎస్ ఏంఏ వెల్ఫేర్ ఫండ్కి ప్రకటించారు. కార్పొరేట్ విద్యాసంస్థల ప్రవేశం లేకుండా స్థానిక స్థాయిలో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచే దిశగా కృషి చేస్తున్నామన్నారు. ప్రతి పాఠశాల నుంచి కనీసం ఇద్దరు విద్యార్థులు ఐఐఐటి మహబూబ్ నగర్కి ఎంపిక కావాలన్నది లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్,టిఆర్ఎస్ ఎంఏ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. మధుసూదన్ అధ్యక్షులు ఎస్. శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. క్రాంతి కుమార్ జిల్లా అధ్యక్షులు బి. లక్ష్మణ్ పట్టణ అధ్యక్షులు జి. వంశీ మోహన్ ఇతర ప్రముఖులు, విద్యాసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 పరీక్ష రద్దు చేయాలి

**-నైతిక బాధ్యత వహిస్తూ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ రాజీనామా చేయాలి**

**-జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్వీ నాయకులు, నిరుద్యోగుల నిరసన**

**-ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం**

నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 13(మనం న్యూస్) : గ్రూప్-1 పరీక్షను రద్దు చేయాలని బీఆర్ఎస్వీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నిరుద్యోగులు నిరసన ప్రదర్శన నిర్వహించి, రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ నాయకులు, నిరుద్యోగులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులు, యువత పట్ల శాపంగా మారిందన్నారు. హైకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా గ్రూప్-1 పరీక్షను రద్దు చేయాలన్నారు. గ్రూప్-1 పరీక్షకు తక్షణమే కొత్తగా నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. జీవో నెం 29 రద్దు చేయాలని, జీవో నెం 55 ఇంప్లిమెంట్ చేయాలని కోరారు. హైకోర్టు చెప్పినట్టుగా అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో జ్యూడిషియల్ కమిషన్ ఏర్పాటు చేసి పూర్తి స్థాయి విచారణ చేపట్టాలన్నారు. అనేక సెంటర్లో అక్రమాలు చోటు చేసుకున్నట్లు నిరుద్యోగులు ఆరోపిస్తున్న నేపథ్యంలో ఆపరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దీనికి నైతిక బాధ్యత వహిస్తూ టీజీపీఎస్సీ చైర్మన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.



అభ్యర్థులందరికీ 28 కేంద్రాల్లో సెంటర్లు కేటాయించగా కోఠి మహిళా కళాశాలలో మహిళా అభ్యర్థులకు ప్రత్యేకంగా రెండు సెంటర్లలో 71 మంది ఎంపికయ్యారని, మిగిలిన 26 సెంటర్లో 139 మంది ఎంపికయ్యారని ఇది ఎలా సాధ్యమని ప్రశ్నించారు. 563 ఉద్యోగాలలో కేవలం 9 శాతం మంది మాత్రమే తెలుగు మీడియం విద్యార్థులు ఉన్నట్లు టీజీపీఎస్సీ షీల్ కవర్లో పేర్కొందన్నారు. ఇంగ్లీష్లో 12,381 మంది పరీక్ష రాస్తే 508 మంది ఎంపికయ్యారని, తెలుగులో 8,694 మంది పరీక్ష రాస్తే కేవలం 56 మంది మాత్రమే ఎంపికయ్యారని తెలిపారు. దీనివల్ల తెలుగు మీడియం చదివిన అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. అభ్యర్థులు రీ-కౌంటింగ్ అప్లికేషన్ చేసుకుంటే వాళ్లకు మార్కులు తగ్గాయన్నారు. నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న పబ్లిక్ సర్వీస్ కమిషన్, ఆ రోజు సమైక్య రాష్ట్రంలో అప్పటి కమీషన్ చైర్మన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అన్యాయం జరగడంతో పోరాడినట్లు తెలిపారు. ఇప్పుడున్న కమీషన్ అదే విధానాన్ని అనుసరించటం వల్ల గ్రూప్-1 అభ్యర్థులకు అన్యాయం జరిగిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పట్టింపులకు పోకుండా హైకోర్ట్ డివిజన్ బెంచి, సుప్రీంకోర్టుకు వెళ్లవద్దని, అభ్యర్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అడిగే వారిని అరెస్టులు చేయడం కాదు గ్రూప్ -1 పరీక్షల్లో అవకతవకలకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రూప్-1 పరీక్షల్లో అవకతవకలకు బాధ్యత వహించి రేవంత్ రెడ్డి, టీజీపీఎస్సీ చైర్మన్, కమిషన్ అధికారులు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రభుత్వంపై యుద్ధం చేయక తప్పదని హెచ్చరించారు. గ్రూప్-1 అభ్యర్థులకు న్యాయం జరిగేంత వరకూ బీఆర్ఎస్వీ పోరాటం చేయక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగులు, బీఆర్ఎస్వీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ అతినారపు విష్ణు సాగర్, బీఆర్ఎస్వీ నాయకులు జానకిరామ్, పాలమూరి శివ, రమణ, వంశీగౌడ్, మానపాడు రవిందర్, అఖిల్ గౌడ్, ప్రశాంత్, సైఫుద్దీన్, బెక్కరి శివ, దుడ్డు బాలు, ప్రశాంత్, సంతు దూకుడు, గుంటి బాలు, మిద్దెల ప్రకాష్, శివ భీమయ్య, పాలెం రవీందర్ రెడ్డి, ఎం.డీ.గఫుర్, కార్యకర్తలు, బీఆర్ఎస్ యువజన నాయకులు గుంపల్లి పర్వతాలు, శాంతయ్య, లోకేష్, శ్యామ్, శ్రీను పాల్గొన్నారు.

# నేడు చారకొండ,శిరసనగండ్ల సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ నిలిపివేత

**– ఏఈ జానకిరామ్ నాయక్**

చారకొండ,సెప్టెంబర్13(మనం న్యూస్): నేడు చారకొండ,శిరసనగండ్ల సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు,33/11 కె.వి మాడుగుల ఫీడర్ లైన్ మరమ్మతుల కారణంగా విద్యుత్ నిలిపివేయడం జరుగుతుంది.కనుక రైతులు,వ్యాపారస్తులు సహకరించగలరని శనివారం చారకొండ విద్యుత్ శాఖ ఏ ఈ జానకి రామ్ నాయక్ ప్రకటనలో తెలిపారు.

# గాంధీ భవన్లో మీడియాతో మాట్లాడిన దేవరకద్ర ఎమ్మెల్యే

**- కేటీఆర్ పై తీవ్ర విమర్శలు..**




మహబూబ్ నగర్, సెప్టెంబర్ 13:(మనం న్యూస్): గాంధీ భవన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మహబూబ్నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి రాష్ట్ర బీఆర్ఎస్ నేతలపై, ముఖ్యంగా కేటీఆర్పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. 'కేటీఆర్ తీరుపై జాలి వేస్తోంది' అని ఎద్దేవా చేసిన జియంఆర్, 'దోచుకున్న సొమ్ము పంపకాలలో తేడాలు రావడం వల్ల కుటుంబ కలహాలు వచ్చాయి. అదే ఆయన మతి భ్రమకు కారణమై ఉండొచ్చు,' అంటూ వ్యాఖ్యానించారు.

**పాలమూరుపై బి ఆర్ ఎస్ నేతల వాదనలు అర్ధరహితం:**

కెసిఆర్ పాలమూరు జిల్లాకు మోసం చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ, 'పాలమూరును మోసం చేసిన మీకు ఇక్కడి ప్రజలను చూసే హక్కు లేదు. మిమ్మల్ని ఎంపీగా గెలిపించిన జిల్లా ప్రజలకు తిరుగులేని అన్యాయం జరిగింది,' అన్నారు.

**ప్రాజెక్టులు గాలికి వదిలేసిన కేసీఆర్ ప్రభుత్వం:**

'మీరు 2015లో చెప్పిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ మూడు సంవత్సరాల్లో పూర్తవుతుందన్న హామీ పది సంవత్సరాలు గడిచినా నెరవేరలేదు. భూసేకరణ లేకుండానే కాలువలు కట్టిన ఘనుడు కేసీఆర్,' అని ఎద్దేవా చేశారు. 'సొంత పేపర్, చానల్లో డబ్బా కొట్టుకోవడం తప్ప ఇంకేమీ లేదు'

కేటీఆర్ పౌర ప్రచారాలను విమర్శిస్తూ, 'సొంత మీడియాలో బాహుబలి ప్రొజెక్షన్ చూపించుకుంటున్న కేటీఆర్ను పాలమూరు ప్రజలు పట్టించుకోవడం లేదు,' అన్నారు.

**ప్రజల సమస్యలపై శ్రద్ధ లేని బి ఆర్ ఎస్:**

ధరణి, కాళేశ్వరం, లిక్కర్ స్కాంలను ప్రస్తావించిన జియంఆర్, 'ప్రజల దృష్టి మళ్లించేందుకే పాలమూరు పర్యటనలు. కేటీఆర్ పబ్లిసిటీకి వచ్చారు కానీ పాలమూరుకు పనికి రారు,' అన్నారు.

**రేవంత్ రెడ్డి అభివృద్ధిపై ప్రశంసలు:**

రేవంత్ రెడ్డి పాలనపై విశ్వాసం వ్యక్తం చేసిన జియంఆర్.. 'పాలమూరు ముద్దుబిడ్డ అయిన ముఖ్యమంత్రి గారు అన్ని రంగాల్లో జిల్లాను అభివృద్ధి చేస్తూ, ఏడాదికి రూ. 20,000 కోట్ల బడ్జెట్ వెచ్చిస్తున్నారు. మా అభ్యర్థనల మేరకు నిధులు కేటాయిస్తున్నారు,' అని తెలిపారు.

**చేనేత కార్మికులకు మోసం:**

'గద్వాలలో టెక్స్టైల్ పార్క్ అంటూ హామీలు ఇచ్చిన కేటీఆర్, చేనేత కార్మికులను మోసం చేశారు,' అంటూ విమర్శలు గుప్పించారు.

**'పార్టీ ఫిరాయింపులపై మీకు మౌలిక హక్కు లేదు':**

'ప్రతిపక్షాల నిధులు ఎగరేసి పార్టీలను మింగిన బకాసురులుగా మీరు నిలిచారు. ఇప్పుడు మీరు మాట్లాడిన మాటలు ప్రజలకు అపనమ్మకమే,' అంటూ జియంఆర్ విమర్శలు గుప్పించారు.



## హెల్త్ అసిస్టెంట్ యాదగిరిని పరామర్శించిన మాజీ మంత్రి నాగం

నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 13(మనం న్యూస్) : గత కొన్ని రోజుల నుంచి తీవ్ర అనారోగ్యం పాలై ప్రస్తుతం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో హేమంత్ న్యూరో హాస్పిటల్లో చికిత్స పొందుతున్న హెల్త్ అసిస్టెంట్ తాళ్ల యాదగిరిని శనివారం హాస్పిటల్ కు వెళ్లి మాజీ మంత్రి డాక్టర్ నాగం జనార్దన్ రెడ్డి పరామర్శించారు. ఆయనతో పాటు సీనియర్ నాయకులు అర్థం రవి, తిమ్మాజిపేట పాండు, బాల గౌడ్, కృష్ణారెడ్డి, ఐతోల్ లక్ష్మయ్య, బోనాసి లక్ష్మయ్య, రాజవర్ధన్ రెడ్డి, కురుమయ్య, సుబ్బయ్య, భీమయ్య, శంకర్, భీముడు, సత్యం, కర్ణాకర్, మూలంటి వెంకటేష్, అహ్మద్, పెంటయ్య గౌడ్, విష్ణు చారి, స్టార్ రాజు, పాషా పాల్గొన్నారు.

## గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు

నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 13(మనం న్యూస్) : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పల్లవి మోడల్ స్కూల్లో గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ విద్యార్థుల తాతయ్యలు, అమ్మమ్మలు పెద్ద సంఖ్యలో హాజరై పిల్లలతో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ప్రతినిధులు మాట్లాడుతూ విద్యార్థుల సమగ్రాభివృద్ధికి తల్లి దండ్రులతో పాటు తాతయ్యలు, అమ్మమ్మలు కూడా సమానంగా తోడ్పడతారని చెప్పారు. వారిచే పిల్లలు మోరల్ వాల్యూస్, ఎథిక్స్, ఆచార వ్యవహారాలు, దేశభక్తి ఎక్కువగా




నేర్చుకుంటారని తెలిపారు. ఈ తరహా వేడుకలు విద్యార్థుల్లో పెద్దల పట్ల గౌరవభావన పెంచడంతో పాటు కుటుంబ బంధాలను మరింత బలపరుస్తాయని అన్నారు. ఈమేరకు విద్యార్థులు, గ్రాండ్ పేరెంట్స్ కోసం ప్రత్యేకంగా ఆటలు, పాటలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పిల్లలతో పాటుగా నానమ్మలు, అమమ్మలు, తాతయ్యలు పాల్గొనడం ద్వారా కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేయగా, గ్రాండ్ పేరెంట్స్ను విద్యార్థుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటికలు, ఆలపించిన గీతాలు ఆహుతులను అలరించాయి. ఈ సందర్భంగా స్కూల్ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రాండ్ పేరెంట్స్ కలిసి పాల్గొనడం ద్వారా కార్యక్రమం విశేషంగా నిలిచింది.



## బిజినపల్లి ఎస్బిఐ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఫైనాన్సియల్ ఇన్క్లూషన్ సాచురేషన్ అవగాహన

బిజినపల్లి సెప్టెంబర్ 13 (మనం న్యూస్): మండలం పరిధిలోని లట్టుపల్లి గ్రామంలో బిజినపల్లి ఎస్ బి ఐ శాఖ వారి ఆధ్వర్యంలో శనివారం ఉదయం గ్రామపంచాయతిలో కే వై సి పెండింగ్లో ఉన్న ప్రతి ఖాతాదారుడు రీ కేవైసి చేసుకోవాలని బ్రాంచ్ మేనేజర్ యం. నవీన్ కుమార్ కోరారు. అనంతరం ఫీల్ ఆఫీసర్ ఫరూక్ బాష మాట్లాడుతూ... క్రాప్ లోన్స్ తీసుకున్న ప్రతి రైతు సకాలంలో రెన్యూవల్ చేసుకున్నట్లు అయితే గవర్న మెంట్ తరుపున 3% సబ్సిడీ వస్తుందన్నారు. మహిళా సంఘాల గ్రూప్ లోన్స్ సభ్యులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అధేవిధంగా అసిస్టెంట్ మేనేజర్లు, జె. రవి కుమార్, రాజా, సులేమాన్ అకౌంటు ఓపెనింగ్స్, ఆన్లైన్ బ్యాంకింగ్ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. బ్యాంకు ఇన్సూరెన్సు మేనేజర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ.... పర్సనల్ ఆక్సిడెంట్ ఇన్సూరెన్సు,హెల్త్ ఇన్సూరెన్సు,లైఫ్ ఇన్సూరెన్సు వివిధ రకాల గవర్నమెంట్ స్కీమ్ ల గురించి సంపూర్ణంగా వివరించారు. ఇట్టి కార్యక్రమంలో మినీ బ్యాంక్ సుబాష్, బ్యాంక్ సిబ్బంధి, విష్ణువర్ధన్, ఆంజనేయులు, రాము, ప్రసాద్, జమీల్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకు పూర్వ వైభవం తెస్తాం..

**కేటీఆర్ ను కలిసిన కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్..**

కల్వకుర్తి సెప్టెంబర్ 13(మనం న్యూస్): బిఆర్ఎస్ పార్టీకు పూర్వ వైభవం తేవడానికి కృషి చేస్తామని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పేర్కొన్నారు.శనివారం హైదరాబాద్ నగరంలోని నివాసంలో మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ కల్వకుర్తి నియోజకవర్గ తాజా పరిస్థితులు,పార్టీ బలోపేతంపై తనతో విస్తృతంగా చర్చించినట్లు మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీను కల్వకుర్తి నియోజకవర్గంలో మరింత పటిష్టం చేయాలని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని కేటీఆర్ దిశానిర్దేశం చేశారని పేర్కొన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకు పూర్వ వైభవం తీసుకొచ్చేలా కృషి చేస్తానని పార్టీ కార్యకర్తలంతా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఐక్యంగా పని చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట వెల్దండ మాజీ జెడ్పీటిసి డాక్టర్ విజితారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ ఆమనగల్ మండల అధ్యక్షుడు అర్జున్ రావు,పార్టీ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.



# రోడ్డెక్కిన రైతులు

**-యూరియా కావాలంటూ జిల్లా కేంద్రంలో ప్రధాన రహదారిపై బైఠాయింపు**

**-రాస్తా రోకోతో నిలిచిపోయిన వాహనాలు**



నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 13(మనం న్యూస్) : యూరియా కోసం రైతన్నలు రోడ్డెక్కారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం ముందు ప్రధాన రహదారిపై బైఠాయించారు. ఎమ్మెల్యే రావాలి, అధికారులు రావాలి యూరియా అందజేయాలంటూ నినాదాలు చేశారు. యూరియా సరఫరాలో ప్రభుత్వం విఫలమవుతున్నదని విమర్శించారు. పోలీసులు వారిని నచ్చజెప్పి ఆందోళన విరమింప జేశారు. సంఘటనకు సంబంధించిన వివరాలు.. నాగర్ కర్నూల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు యూరియా కోసం పట్టణానికి వచ్చారు. జిల్లా కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం దగ్గర రైతులు ఉదయం నుంచి పడికాపులు కాయగా 20 మందికి మాత్రమే యూరియా ఇచ్చి యూరియా లేదని, సోమవారం మాత్రమే యూరియా బ్యాగులు ఇస్తామని చెప్పి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం మూసుకుని సిబ్బంది వెళ్లిపోయారు. దీంతో ఆగ్రహించిన రైతులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. దేంతో రెండువైపులా వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయి ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడించి. నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే ఇప్పటికైనా రైతుల గురించి పట్టించుకుని యూరియా ఇప్పించాలని కోరారు. వ్యవసాయ అధికారి రైతులు టోకెన్లు తీసుకున్న వారు మరుసటి రోజున యూరియా బ్యాగులు తీసుకోవాలని చెప్పారు. రైతులకు అందరికి వారం రోజులలోగా ఏరియా సరిపడా అందిస్తామని హామీ ఇచ్చారు. కాగా రైతులు ఈ నెల 8వ తారీఖున ఇచ్చిన టోకెన్ల ప్రకారం యూరియా బ్యాగులు ఇవ్వడంలేదని, ఏవో తో వాగ్వాదానికి దిగారు. సీఐ అశోక్ రెడ్డి, పోలీస్ సిబ్బంది అక్కడి చేరుకుని రైతులను నచ్చజెప్పి పంపించేశారు. ఆందోళనలో శ్రీపురం, నల్లవెల్లి, అవురాసిపల్లి, కుమ్మెర, ఎండబెట్ల, బొందలపల్లి గ్రామాల రైతులు ఉన్నారు.



## దైవ సన్మార్గంతోనే మానసిక ప్రశాంతత

**పబ్బతి ఆంజనేయ స్వామిను దర్శించుకున్న న్యాయమూర్తి శ్రీదేవి...**

ఊర్కొండ సెప్టెంబర్ 13(మనం న్యూస్): దైవ సన్మార్గంతోనే ప్రతిఒక్కరికి మానసిక ప్రశాంతత లభిస్తుందని కల్వకుర్తి కోర్టు న్యాయమూర్తి శ్రీదేవి అన్నారు. శనివారం ఊర్కొండ మండల పరిధిలోని ఊర్కొండపేట గ్రామ శివారులో భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారంగా ప్రసిద్ధి గాంచిన శ్రీపబ్బతి ఆంజనేయస్వామి దేవాలయాన్ని కల్వకుర్తి కోర్టు న్యాయమూర్తి శ్రీదేవి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి శ్రీదేవికు దేవాలయ పాలకమండలి చైర్మన్ నారెడ్డి సత్యనారాయణరెడ్డి శాలువాతో సన్మానించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ పాలకమండలి సభ్యులు ఆంజనేయులు,దార బంగారయ్య,మల్లేష్,రమేష్, ఎక్స్ అఫీషియో మెంబర్ మహేష్ శర్మ,అర్చకులు శ్రీనివాసశర్మ,ఎస్త్రు కృష్ణదేవ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేయాలి...

**బీజేపీ రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి...**



ఊర్కొండ సెప్టెంబర్ 13(మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే రైతులకు మంజూరు చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి డిమాండ్ చేశారు.మండల పరిధిలోని రైతులు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల కోసం ప్రభుత్వానికి డీడీలు చెల్లించి నెలలు గడుస్తున్న పట్టించుకోకపోవడంతో శనివారం బీజేపీ ఊర్కొండ మండల అధ్యక్షుడు రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో రైతులు పెద్ద ఎత్తున జడ్చర్ల- కోదాడ ప్రధాన రహదారిపై నిర్వహించిన రాస్తారోకో కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్దన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఊర్కొండ మండల పరిధిలోని రైతుల కష్టాలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ట్రాన్స్ఫార్మర్లను అందించాలని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు తక్షణమే ట్రాన్స్ఫార్మర్లు అందించని పక్షంలో ఏడిఈ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలిపారు. అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు క్యూ లైన్లో నిలబడకుండా యూరియాను సకాలంలో సరఫరా చేయాలను ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ట్రాన్స్ఫార్మర్ల కోసం రైతులు నిర్వహించిన రాస్తారోకోతో జాతీయ రహదారిపై కొద్దిసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.. స్థానిక పోలీసులు రైతులకు నచ్చజెప్పడంతో వారు శాంతించి రాస్తారోకోను విరమించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు లక్ష్మారెడ్డి, ఆంజనేయులు,కొమ్ము శ్రీను, కంఠం సందీప్,లతో పాటు రైతులు పాల్గొన్నారు.

## ట్రైబల్ వెల్ఫేర్ టీచర్స్ ప్రీమియం లీగ్ ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



అచ్చంపేట సెప్టెంబర్ 13 ( మనం న్యూస్): పాఠాలతోపాటు ఆటలను కూడా ప్రాముఖ్యత ఇచ్చే విధంగా ముందుకు వెళుతున్న ఈ సమాజంలో నాగర్ కర్నూలు జిల్లా గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయ బృందం అందరూ కలిసి ట్రైబల్ వెల్ఫేర్ టీచర్స్ ప్రీమియం లీగ్ ను నిర్వహించాలని అనుకొని గిరిజన సంక్షేమ శాఖలో ఉన్న ఉపాధ్యాయ బృందం నాలుగు టీములుగా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఇందులోగా నలుగురు ఉపాధ్యాయులు ముందుకు వచ్చి నాలుగు టీముల స్పాన్సర్ తీసుకోవడం జరిగింది కె చంద్రశేఖర్ చంద్రశేఖర్ సూపర్ కింగ్స్ గా, ఆంజనేయులు పవర్ స్టార్ గా, లింగస్వామి ఎం ఎల్ ఎస్ లీడర్సా మల్లేష్ మల్లేష్ రాయల్ సూపర్ కింగ్స్ గా నాలుగు టీంలను తీసుకోవడం జరిగింది. ఈ ట్రైబల్ వెల్ఫర్ టీచర్స్ ప్రీమియం లీగ్ను ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకొని ఆటలను ప్రారంభించడం జరిగింది. అదేవిధంగా ఈ టోర్నమెంట్ కు నాగర్ కర్నూల్ రంగారెడ్డి జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ బిమ్లా నాయక్ ట్రోపి స్పాన్సర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ సి ఎం ఓ తిరుపతయ్య , ప్రధానోపాధ్యాయులు లింగయ్య విజయ భాస్కర్ లింగస్వామి రాజు నరేష్ సుధీర్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.






## విద్యాసంస్థల సమస్యలు పరిష్కరించాలి

నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 13(మనం న్యూస్) : బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని విపంచి పాఠశాలలో మహిళా విభాగం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ విద్యా సంస్థలు ప్రారంభమయి దాదాపు మూడు నెలలు గడిచినా నేటికీ ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయన్నారు. దాదాపు ఆరు నెలల నుంచి వసతి గృహాలకు భోజన రుసుములు, రెండు సంవత్సరాలుగా అద్దె భవనాల కిరాయి, మూడు సంవత్సరాలుగా ఉపకార వేతనాలు పెండింగ్లో ఉన్నాయన్నారు. ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉందని విమర్శించారు. జిల్లా అధ్యక్షుడు సాయిబాబు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు, మహాలక్ష్మి పథకానికంటే తక్కువ బడ్జెట్ కేటాయించి విద్యను అపహాస్యం చేసిందని, విద్యార్థులను చిన్న చూపు చూస్తున్నదని మండిపడ్డారు. వసతి గృహాలలో పనిచేస్తున్న పొరుగు సేవల సిబ్బందికి ఆరు నెలలుగా జీతాలు లేవని, తక్కువ రుసుములకు పనిచేస్తున్న వారికి వేతనాలు లేక, ఇల్లు గడవక నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టణ మహిళా సమన్వయ కర్తగా అరుణను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల నాయకురాలు సుమిత్ర, పల్లవి, ప్రమీల, ఐశ్వర్య, పల్లవి, రిషిత, కవిత, అంజలి పాల్గొన్నారు.

# మా గురువులే మాకు ఆదర్శం


**ఆత్మీయ సమ్మేళనం అపూర్వం**
**గత స్మృతులు గుర్తు కోస్తున్నాయి పూర్వ విద్యార్థులు**
**ఘనంగా గురువులును సన్మానం చేసిన విద్యార్థులు**
**ప్రేమాభిమానం తో గౌరవించుకోవాలి..**
**గురువులు హితబోధ**



అచ్చం పేట, 13సెప్టెంబర్, (మనం న్యూస్): గత కాలం స్మృతులు గుర్తుకు వస్తూ నాటి కాలమే మంచి తీపి గుర్తులుగా మా మదిలో నిలిచాయని విద్యార్థి దశ లో తమ స్నేహ బంధ్దాన్ని లింగాల గురుకుల విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం లో ఒకరి కొకరు ఆనందం తో భార్య, కుట్టుంబ విశేషాలు తెలుసుకొని సంబర పడ్డారు. శుక్రవారం

అచ్చంపేట పట్టణంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్లో ఈ సమ్మేళనం ఆనంద కేలిలో ఉత్సాహం గా 1996-97పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో విజయం గురువులను ఆహ్వానించి తమ భావాలను, నేడు ఎక్కడ ఏ ఏ వృత్తిపరంగా స్థిర పడ్డారో ఇలా అనేక స్మృతులు గుర్తకొస్తున్నాయి నిత్యం అంటూ కార్యక్రమం కొనసాగింది. వందేమాతరం గీతం తో సమ్మేళనం సభ ప్రారంభమై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. తమ తరగతి మిత్రులు అశువులు బాసిన మన్ననూరు గ్రామానికి చెందిన కీర్తిశేషులు బి రవి, వీపనగండ్ల గ్రామానికి చెందిన దయ్యపు బాలకృష్ణ ఇద్దరికీ నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఆనాటి ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాల 1996-97 పదవ తరగతి బ్యాచ్ 29 సంవత్సరాల తరువాత అచ్చంపేటలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సి. నాగేశ్వర్ (నేడు అర్ టి సి కండక్ట్ ర్) అధ్యక్షతన జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగినటువంటి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ పలువురు విద్యార్థులు మాట్లాడడం జరిగింది. ఈ ఆత్మీయ సమ్మేళనానికి ఆనాటి గురువులు ముఖ్య అతిథులుగా రాజారావు , భానుమూర్తి ,వెంకట్ రెడ్డి, భీమయ్య సారు,హాజరైనారు. గురువులంటే కనీస గౌరవం లేని ఇలాంటి సమయాల్లో రిటైర్ అయినా గాని మమ్మల్ని గుర్తుంచుకొని ఈ ఆత్మీయ సమ్మేళనానికి పిలిచి గౌరవించి సన్మానిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని ఉపాధ్యాయులు కొనియాడారు ఈ సందర్భంగా వారిని క్లాస్మెంట్ తరఫున శాలువా మెమొంటోస్తో సత్కరించి ప్రభాకర్ ముగింపు ఉపన్యాసం ఇచ్చి జన గణ మన జాతీయగీతంతో సమావేశాన్ని ముగించారు దీన్ని పూర్తిస్థాయిలో సక్సెస్ చేయడంలో అందరికీ మంచి భోజనాన్ని అందించి అవిశ్రాంతంగా శ్రమించిన ఎం. నారాయణ, జె గోపాల్, ఎం. రవికుమార్,పి. పరమేష్, ఈ.పరిపూర్ణయ్య బృందానికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వంగూరు రాంప్రసాద్,డి ప్రభాకర్,కె విష్ణువర్ధన్, సి సత్యకుమార్,ఎం నారాయణ, జె గోపాల్,టి వెంకట్రాముడు,ఏ శ్రీనివాసులు,టి బాల మునిస్వామి,కే మషన్న,కే యుగంధర్ ఈ సేవ్య నాయక్ జి సైదులు,కే రాందాస్, పబ్బతి మునిస్వామి, ఈ రవికుమార్,పర్వతాలు,తదితరులు పాల్గొన్నారు





## ఆశా వర్కర్స్ యూనియన్ కమిటీ ఎన్నిక

నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 13(మనం న్యూస్) : తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా 3వ మహాసభలు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ రాబోయే మూడున్నర సంవత్సరాల కాలంలో జిల్లాలో చేపట్టవలసిన కార్యక్రమాలు భవిష్యత్తు పోరాటాల గురించి ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీ లేని పోరాటం చేస్తామని వెల్లడించారు. అందులో భాగంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయించేందుకు పోరాటాలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం ఫికస్డ్ వేతనం 18,000 సాధించేందుకు అందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం కనీస వేతనం 26,000 పెంచాలని డిమాండ్ చేస్తూ భవిష్యత్తులో మరిన్ని పోరాటాల నిర్వహిస్తామన్నారు.

## గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ మృతి

**- నివాళులర్పించిన పలు ప్రజా సంఘాలు నేతలు**



అచ్చంపేట సెప్టెంబర్ 13(మనం న్యూస్): నాగర్ కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలం ఈగల్ పెంట పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న సల్వాది బాలయ్య (56) శుక్రవారం రోజు రాత్రి గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు. బాలయ్యది స్వగ్రామం అచ్చంపేట మండలం సింగారం గ్రామం గతంలో అచ్చంపేట్, సిద్దాపూర్, మహబూబ్నగర్, ఆమనగల్ పలు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించడం జరిగింది. ఆయనకు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. బాలయ్య మృతి పట్ల తోటి పోలీస్ సిబ్బంది సంతాపం వ్యక్తం తెలియజేయడం జరిగింది. అదేవిధంగా బాలయ్య గతంలో అనేక ప్రజా పోరాటాల కోసం ప్రజలలో మమేకమవుతూ ప్రజల మనసు గెలుచుకున్న హెడ్ కానిస్టేబుల్ సల్వాది బాలయ్య ప్రజా సంఘాల్లో పనిచేయడం జరిగిందని ప్రజాసేవ కోసం ఎంతో గానో ముందుండేవాడని ప్రజా సంఘాల నేతలు తెలిపారు. ఆయన అకాల మరణానికి చింతిస్తూ సింగారం గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆయన పార్థివ మృతదేహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఆయన ను గ్రామంలో ఘనంగా ఊరేగించుకుంటూ స్మశాన్నిగా వాటిక దగ్గరికి పెద్ద ఎత్తున అన్ని వర్గాల ప్రజలు చేరుకున్నారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పర్వతాలు, జిల్లా నాయకులు, అచ్చంపేట మండల కార్యదర్శి సైదులు, జిల్లా ఎస్ఎఫ్ఐ నాయకులు సయ్యద్, ఆర్టిసి సీనియర్ నాయకులు శివకుమార్, రాములు, సిపిఎం మల్లేష్, మహిళా సంఘాల నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



## ఎన్.టి.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో దోస్త్ ద్వారా స్పాట్ అడ్మిషన్లు

మహబూబ్ నగర్ టౌన్, 13సెప్టెంబర్, (మనం న్యూస్): ఎన్.టి.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల(అటానమస్) మహబూబ్నగర్లో, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి మరియు కమిషనర్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ వారి ఆదేశానుసారం డిగ్రీ కోర్సులలో మిగిలిపోయి ఉన్న సీట్లకు స్పాట్ అడ్మిషన్ల కోసం అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి. రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ ప్రక్రియ రెండు విడతలలో నిర్వహించబడును. మొదటి విడత కేవలం లోకల్ విద్యార్థులకు మాత్రమే స్పాట్ అడ్మిషన్లు ఇవ్వబడును. అడ్మిషన్ పొందగోరు విద్యార్థులు ఇదివరకే దోస్త్ లో రిజిస్ట్రేషన్ చేసుకొని ఎక్కడ కూడా సీటు పొందని వారు తమ ధృవీకరణ పత్రాలైన ఎస్. ఎస్. సి. మెమో, ఇంటర్మీడియట్ టి.సి. మరియు మెమో, కుల ధృవీకరణ పత్రం, బోనఫైడ్, ఆధార్ ఒరిజినల్ సర్టిఫికెట్లతో, (రిజిస్ట్రేషన్ చేసుకున్న అప్లికేషన్ ప్రింట్ తీసుకోని) ఒక ఫోటో జత చేసి తేదీ 15. 9. 2025 నుండి 16. 9. 2025 వరకు అప్లికేషన్స్ సమర్పించాలి. అదే విధంగా ఇంతవరకు దోస్త్ లో రిజిస్ట్రేషన్ చేసుకొని వారు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకొని అప్లికేషన్ తో పాటు పైన చెప్పిన సర్టిఫికెట్లతో 15.09.2025 మరియు 16.09.2025 తేదీల లో కళాశాల లో దరఖాస్తులు సమర్పించవలెనని తెలిపారు. అర్హులైన వారికి 17. 9. 2025 న కళాశాలలోని సిసి ఓటీపీ ద్వారా కళాశాల సీట్లు ఇవ్వబడును. మొదటి విడతలో మిగిలిన సీట్లకు రెండవ విడత లో తేదీ 18. 9. 2025 నుండి 19. 9. 2025 వరకు లోకల్ మరియు నాన్ లోకల్ విద్యార్థుల నుండి అప్లికేషన్లు స్వీకరించి 20. 9. 2025 నాడు అర్హత గల విద్యార్థులకు సిసి ఓటీపీ ద్వారా సీటు ఇవ్వబడును. ఈ ప్రక్రియ మొత్తం ప్రభుత్వ రిజర్వేషన్ నియమాలకు అనుగుణంగా నిర్వహించబడును. అడ్మిషన్ పొందగోరు విద్యార్థులు తప్పనిసరిగా కళాశాలలోనే సంప్రదించాలని కళాశాల ప్రిన్సిపల్ తెలియజేశారు. ఇతర వివరాలు కొరకు కళాశాల దోస్త్ కన్వీనర్ యం. మదుసుదన్ శర్మ ని 944-084-2201 , సంప్రదించాలని కళాశాల ప్రిన్సిపాల్ తెలియజేశారు .

## నిత్య అన్నదానానికి రూ. 25వేల విరాళమిచ్చిన భక్తులు

అచ్చంపేట సెప్టెంబర్ 13(మనం న్యూస్): శ్రీశైలం ఉత్తర ద్వారంగా పిలువబడుతున్న శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం రంగాపురం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఆలయౌ జన దినమున జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను నిత్యా అన్యధాన కార్యక్రమాలను రోజురోజుకు పెరుగుతున్న జనాభివృద్ధికి ఉమామహేశ్వర క్షేత్రానికి నిత్యం వస్తున్న యాత్రికులకు ఉమామహేశ్వర పాలక మండలి చేస్తున్న నిత్యా అన్నదాన కార్యక్రమానికి చూసిన నాగర్ కర్నూల్ జిల్లా వాస్తవ్యులు సామల



రాజశేఖర్ ధర్మపతి శ్రీలత వారి కుటుంబం నుంచి నిత్యా అన్నదానం కోసము రూ.25 వేల విరాళముగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పాలకమండలి మరియు ఆలయా అర్చకులు ఉమామహేశ్వర స్వామి వారి సన్నిధిలో విరాళం ఇచ్చిన దంపతులకు ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. స్వామివారికి అర్చకులు ఆశీర్వాదం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ భీరం మాధవరెడ్డి పాలకమండలి సభ్యులు ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీనివాసులు, ఆలయ సిబ్బంది వారికి ప్రత్యేకత కృతజ్ఞతలు తెలపడం జరిగింది.



## నూతన జాతీయ విద్యా విధానం 2020 ప్రమాదకరం

**యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జంగయ్య**

నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 13(మనం న్యూస్) : కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యా విధానం అత్యంత ప్రమాదకరమని యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జంగయ్య అన్నారు. సిఐటియు జిల్లా కార్యాలయంలో శనివారం డీవైఎఫ్ఐ జిల్లా కమిటి ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ మాజీ అఖిల భారత అధ్యక్షుడు కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన జాతీయ విద్యా విధానంపై నిర్వహించిన సెమినార్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నూతన విద్యా విధానం 2020 పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తుందన్నారు. విద్యా సంస్థల స్వయం ప్రతి పత్తిని పెంచడం, ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహించడం ద్వారా విద్యను వాణిజ్యీకరణ చేస్తుందని ఆరోపించారు. ఇది పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందుబాటులో లేకుండా చేస్తుందని, ఫీజుల పెరుగుదలకు దారి తీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యను కార్పొరేట్లకు అప్పగించడం వల్ల అసమానతలు మరింత పెరుగుతాయని, ఎన్ఈపీ దేశానికే ప్రమాదకరమన్నారు. కేంద్రం అనుసరిస్తున్న ప్రయివేటీకరణ, కేంద్రీకరణ, కార్పొరేటీకరణ, మతోన్మాద విధానాలు దేశంలో విద్యార్థులను అశాస్త్రీయ భావజాలానికి గురయ్యేలా చేస్తున్నాయనీ, మూఢత్వం పెరుగుతున్నదన్నారు. దేశంలో అన్ని భాషలకూ సమాన ప్రాధాన్యతను రాజ్యాంగం ఇస్తున్నదనీ, కానీ కేంద్రం ఒక భాషను అందరిపై రుద్దుతున్నదని చెప్పారు. ఒక దేశం ఒకే విధానం, ఒకే దేశం, ఒకే కరిక్యులం అనే నినాదం సమంజసం కాదన్నారు. ఈ దేశంలో భిన్నత్వంలో ఏకత్వం మన నినాదమని వివరించారు. భారత రాజ్యాంగం ప్రకారం దేశంలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచాల్సిన ఆవశ్యకత ఉన్నదని చెప్పారు. కొఠారి కమిషన్ సూచించినట్టుగా జీడీపీలో ఆరు శాతం, కేంద్ర బడ్జెట్లో పది శాతం నిధులు విద్యారంగంపై కేటాయించాలని డిమాండ్ చేశారు. కొఠారి కమిషన్ ఏకరీతి విద్యా నిర్మాణాన్ని సిఫార్సు చేసిందనీ, ఇది 10+2+3 విద్యా విధానంగా రూపొందించబడిందన్నారు. ఈ నిర్మాణం భారతదేశ విద్యా వ్యవస్థలో ఒక ప్రామాణికంగా స్థిరపడిందనీ, దాన్ని కొనసాగిస్తూ, బడ్జెట్లో సరైన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.శివ వర్మ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి. శివశంకర్, నాగపూర్ మధు, జిల్లా సహాయ కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు కుర్మయ్య, శీను పాల్గొన్నారు.

# అందరి చూపు ఆ యువ నాయకుని రాక వైపే?

- అచ్చంపేట గడ్డలో బీఆర్ఎస్ పార్టీకి ఇతనే సరైన నాయకుడు....?
- నియోజకవర్గ ప్రజల మన్ననలు పొందుతున్న శ్రీకాంత్ భీమా...
- అచ్చంపేట ప్రజలకు దగ్గరవుతున్న యువ నేత....
- శ్రీకాంత్ భీమా ట్రస్ట్ పేరుతో ఇదివరకే పలు అభివృద్ధి, సేవా కార్యక్రమాలు...
- అధిష్టానం పిలుపు కోసం ఎదురుచూపు....



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13 (మనం న్యూస్): అచ్చంపేట రాజకీయ పరిణామాలు రోజురోజుకు మారుతున్న తరుణంలో ఈ ప్రాంతానికి కొత్త తరం యువ నాయకుడి కోసం నియోజకవర్గ ప్రజలు ఎదురుచూస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ అచ్చంపేట నియోజకవర్గంలో ప్రభుత్వానికి దీటుగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ ఈ ప్రాంతానికి సరైన నాయకుడు లేకపోవడం పట్ల, మాజీ ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ పిలుపు మేరకు ప్రస్తుతం నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే, అచ్చంపేట బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి గా మర్రి జనార్ధన్ రెడ్డి నియోజకవర్గ బాధ్యతలు చూసుకుంటున్నాడు. ఏదేమైనాప్పటికీ ఈ ప్రాంతానికి కొత్త నాయకుని కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని చెప్పవచ్చు. గతంలో రెండు, మూడుసార్లు ఆయా పార్టీల నుండి గెలుపొందిననాయకులు నియోజకవర్గ ప్రజల అభివృద్ధికి సహకరించకపోవడంతో పాటు పూర్తిస్థాయిలో ఎవరు అచ్చంపేట అభివృద్ధి తోడ్పాటు అందించలేదని పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆయా పార్టీల రాజకీయ నాయకులు తమ స్వార్థం కోసం అచ్చంపేట నియోజకవర్గంను ముందుకు తీసుకరాకపోవడం పట్ల విసుగుచ్చెంది వేసారిన ప్రజలు నవ, యువ, కొత్తతరం నాయకుని కోసం ఎదురుచూస్తున్నారని క్షేత్రస్థాయిలో వినిపిస్తుంది. బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు నేతృత్వంలో పార్టీ బలంగా ఉన్నప్పటికీ... ప్రస్తుతం తను పార్టీ మారిన బాలరాజు బిజెపి పార్టీలోకి వెళ్లడం పట్ల పార్టీ నాయకులు ఇక్కడ వెళ్లాలో, తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక ప్రస్తుతానికి మౌనంగా ఉండి పోతున్నారు. ఒక్క సారిగా గువ్వల పార్టీ ఫిరాయింపు కావడంతో బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలకు చుక్కెదురైంది. బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి సరైన యువ నాయకుడు లేక పోవడం పట్ల పార్టీ కార్యకర్తలు అయోమయంలో పడ్డారు. బీఆర్ఎస్ పార్టీకి మాల సామాజిక వర్గానికి చెందిన శ్రీకాంత్ భీమాను పెడితే పార్టీ మరింత బలపడుతుందని పార్టీ నాయకులు చర్చించుకుంటున్నారు. ఈ అచ్చంపేట ప్రాంతానికి బీఆర్ఎస్ పార్టీ నుండి ఎవరు ప్రతినిత్యం వహిస్తారన్న అంశంపై బీఆర్ఎస్ పార్టీ పెద్దలు, ముఖ్య నేతలు సుదీర్ఘంగా ఆలోచనలు చేస్తున్నారు. ఈ అచ్చంపేట నియోజకవర్గనికీ సరైన నాయకుడు ఎవరని అంటే అచ్చంపేట నియోజకవర్గం అంతట శ్రీకాంత్ భీమా పేరే క్షేత్రస్థాయిలో వినిపిస్తుందని చెప్పవచ్చు... శ్రీకాంత్ భీమా బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీల పాత్ర పోషిస్తే మళ్లీ అచ్చంపేట గడ్డపై గులాబీ జెండా రెపరెపలాడడం ఖాయమని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు ముక్తకంఠంతో అంటున్నారు. అధిష్టానం బీఆర్ఎస్ పార్టీ నుండి ఏ నాయకున్ని నిలబెట్టిన సరే ఆ నాయకుని గెలుపు కోసం పాటుపడతామన్నారు. బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం నిరంతరం శ్రమించడానికి శ్రీకాంత్ బీమా సిద్ధంగా ఉంటారని పార్టీ పెద్దలు, నేతలు, నాయకులు, కార్యకర్తలు ముక్తకంఠంతో అంటున్నరని నియోజకవర్గ ప్రజల ఆ నోట ఈ నోట వినిపిస్తుంది. ఏదేమైనాప్పటికీ అచ్చంపేట గడ్డపై యువ నాయకుడైన శ్రీకాంత్ భీమా బీఆర్ఎస్ పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తే పార్టీకి మరింత పూర్వ వైభవం వచ్చే అవకాశం ఉందని నియోజకవర్గ ప్రజలు అంటున్నారు. పార్టీ తరపున అధిష్టానం ఎవరిని నియోజకవర్గ బాధ్యతలు అప్పగించిన పార్టీ కోసం నిరంతరం కష్టపడి మా నాయకుడిని గెలిపించుకోవడానికి సిద్ధంగా ఉంటామంటమని పార్టీ కుటుంబ సభ్యులు అంటున్నారు.

.... ఇది వరకే శ్రీకాంత్ భీమా ట్రస్ట్ పేరుతో పలు సేవా అభివృద్ధి కార్యక్రమాలు...

అచ్చంపేట, నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో ఇదివరకే యువ నాయకుడు అయిన శ్రీకాంత్ బీమా ట్రస్ట్ పేరుతో పలు అభివృద్ధి సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. సేవా కార్యక్రమాల్లో తనదైన ముద్ర వేసుకొని ప్రజల మన్ననాలు పొందుతున్న శ్రీకాంత్ భీమాకు ప్రజలు జేజేలు కొడుతున్నారు. పిలిస్తే పలికే నాయకుడు శ్రీకాంత్ భీమా బీఆర్ఎస్ పార్టీ నుండి అచ్చంపేట నియోజకవర్గ బాధ్యతలు చేపట్టామని అధిష్టానం పిలుపుమేరకు మేమంతా ఆయన వెంట మేమందరం ముందుంటామన్నారు. బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కష్టపడి తప్పకుండా గెలిపించుకొని కెసిఆర్ సార్ కు గిఫ్టుగా ఇస్తామని ఈ ప్రాంత పార్టీ పెద్దలు, నాయకులు, ప్రజలు ముక్త కంఠంతో చెప్పుకొస్తున్నారు. కింది స్థాయి నుండి క్షేత్రస్థాయి వరకు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ పటిష్టంగా ఉండడం పట్ల సరైన సమయంలో సరైన నాయకున్ని నియమిస్తే పార్టీ మరింత బలపడుతుందని బీఆర్ఎస్ పార్టీ కుటుంబం అంటుంది.

.... అధిష్టానం పిలుపుమేరకు అచ్చంపేట ప్రజలకు నా వంతు పూర్తి సహాయ సహకారాలు, సేవలు అందిస్తా.... శ్రీకాంత్ భీమా...

బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం అచ్చంపేట నియోజకవర్గంలో పార్టీ భవిష్యత్తు కార్యాచరణ కోసం నాకు పిలుపునిస్తే ప్రజలకు సేవ చేయడానికి క్రియాశీల పాత్ర పోషిస్తు,పార్టీ బలోపేతం కోసం మరింత ముందుకు తీసుకెళ్లడానికి నా ప్రయత్నం తప్పక వుంటుందని శ్రీకాంత్ భీమా 'మనం' దినపత్రికతో చెప్పుకొచ్చారు. పార్టీ బలోపేతం కోసం నా వంతు కృషి చేయడానికి నేను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. నియోజకవర్గంలో ప్రతి మండలం, గ్రామానికి వెళ్లి బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులను కలిసి పార్టీ బలోపేతం కోసం ముందుకు తీసుకెళ్లే విధంగా చర్చిస్తానని అన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో పార్టీ సీనియర్ నాయకులు, పెద్దలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతానన్నారు. వారితో మామేకపై పార్టీ బలోపేతం, పార్టీని మరింత ముందుకు నడిపించేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. నియోజకవర్గంలో పలు పార్టీలలో ఇప్పటివరకు ఎంతోమంది ఎమ్మెల్యేలుగా ఉండి అభివృద్ధి విషయంలో పూర్తిస్థాయిలో ప్రజలకు సేవలు చేయలేకపోయారని, అచ్చంపేట గడ్డపై బీ అర్ యస్ పార్టీకి మరోసారి అవకాశం కల్పిస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానన్నారు. నిరంతరం అచ్చంపేట నియోజకవర్గ ప్రజల శ్రేయస్ కోసం పాటుపడతానని ఈ సందర్భంగా 'మనం' పత్రికతో తెలిపారు.

# ఎరువులు.. మందులు కరువు..

**స్వేరో నాగర్ కర్నూల్ జిల్లా కోకన్వీనర్ గిద్ద విజయ్ కుమార్**

నాగర్ కర్నూల్ / తిమ్మాజిపేట, సెప్టెంబర్ 13(మనం న్యూస్) : రైతులకు ఎరువులు, పశువులకు మందులు కరువయ్యాయని, అందుబాటులో ఉండటంలేదని స్వేరో నాగర్ కర్నూల్ జిల్లా కోకన్వీనర్ గిద్ద విజయ్ కుమార్ అన్నారు. తిమ్మాజిపేట మండలంలోని మరికల్ గ్రామంలో పశువుల దవాఖానను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా గిద్ద విజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన గిద్ద కృష్ణయ్య పశువు కోడె దూడ శుక్రవారం నుంచి కడుపు ఉబ్బి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని పశువుల అంబులెన్స్ 1962 కు కాల్ చేసి సమాచారం ఇవ్వగా వాళ్లు నాగర్ కర్నూల్ జిల్లా పశువుల డాక్టర్లకి సమాచారం ఇచ్చారని తెలిపారు. వాళ్ళు ఫోన్ చేసి తమ వద్ద మందులు లేవని ముందుగానే చెబుతున్నారనున్నారు. పశువు దగ్గరికి వచ్చి చూడకుండానే ఫోనో సమాధానం చెబుతున్నారని తెలిపారు. మళ్లీ ఫోన్ చేసి పశువు వద్దకు రావాలని కోరగా ఆలస్యంగా పశువుల అంబులెన్సులో వచ్చిన అత్యవసర డాక్టర్ ప్రియాంక గాలి కుంటు వ్యాధి సోకిందని చెప్పి మందులు స్లిప్ పై రాసి బయట తెచ్చుకోవాలని చెప్పారన్నారు. అంబులెన్స్ ద్వారా అత్యవసర వైద్యం అందించాల్సి ఉండగా డాక్టర్లు అందుబాటులో ఎందుకు ఉండటం లేదని ప్రశ్నించగా తామైతే సర్వీస్ అందిస్తున్నామన్నారని విజయ కుమార్ తెలిపారు. మందులు ప్రభుత్వం సరఫరా చేయడం లేదని, ఎవరికైనా ఫిర్యాదు చేసుకోండని కరాఖండిగా డాక్టర్ ప్రియాంక సమాధానం చెప్పారన్నారు. రాష్ట్రాన్ని పాలిస్తున్న పాలకులకు పరిపాలనపై సోయి లేకుండా పోయిందన్నారు. రైతులకు, పశువులకు, విద్యార్థులకు సరైన వసతులు కల్పించకుండా రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్నారన్నారు. ఇంతకు పశు సంవర్ధక శాఖ మంత్రి ఉన్నారా అని ప్రశ్నించారు. కనీసం మూగ జీవాలకైనా మందులు అందించాలని సీఎం రేవంత్ రెడ్డి, పశుసంవర్ధక శాఖ మంత్రిని కోరారు. డాక్టర్లను, మందులను అందుబాటులో ఉంచాలని పశువులకు సకాలంలో సరైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబులెన్స్ డాక్టర్ అసిస్టెంట్ దీప్తి ఉన్నారు.



# అయ్యా ఈ జీవో మాకొద్దు...





**- జీవో 64 డైలీ వేజ్ వర్కర్ల పాలిట శాపమైంది....?**

**- గత రెండు రోజుల నుండి జిల్లా వ్యాప్తంగా నిరవధిక సమ్మెలు...**

**- పని ఎక్కువ... జీతం తక్కువ...**

**- చాలీచాలని జీతాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్నాం...**

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13 (మనం న్యూస్): రెక్కడుతే గానీ డొక్కాడని ఈ చాలీచాలని జీతాలతో మా మా కుటుంబాలను నెట్టుకొస్తున్నామని జిల్లా వ్యాప్తంగా డైలీ వేజ్ వర్కర్ చెబుతున్న గోడు అంతా ఎంత కాదు. గత 15 ఏళ్లుగా ఇదే మా జీవితం అనుకొని 24 గంటలు పనిచేయడానికి కూడా వెనకాడని మా డైలీ వర్కర్ల జీవితాలతో ఆడుకోవడం ఎంతవరకు సమంజసమని యూనియన్ పెద్దలు అంటున్నారు. నగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా డైలీ యూజ్ వర్కర్లు 144 మంది ఉన్నారు. గిరిజన తెగకు సంబంధించిన 29 ఉండగా, అందులో హాస్టల్స్, కళాశాల వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలో ఉన్నాయి. ఇదే మా జీవితం అని చెంటోర్చి రేయి పగుళ్లు పనిచేసిన 15 ఏళ్ల నుండి రూ.11,700 వేతనాలు ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు.

**..అయ్యా ఈ జీవో మాకొద్దు....**

జీవో 64 డైలీ వేజ్ వర్కర్లపాలిట శాపంగా మారిందని అయ్యాసారు ఈ జీవో మాకొద్దు... అంటూ డైలీ వేజ్ వర్కర్లు గత రెండు రోజుల నుండి జిల్లా వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపట్టడం జరిగింది. ప్రధాన ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్ళ ముందు డైలీ వర్కర్ నిరవధిక సమ్మె చేస్తూ అక్కడే బైఠాయించారు. సమస్యలు పరిష్కరించే వరకు నిరవధిక సభ్యులు లేదని డైలీ వర్కర్ లు ముక్తా కంఠంతో అంటున్నారు. శనివారం అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండల కేంద్రంలోని డైలీ వర్కర్లు వానను సైతం లెక్కచేయకుండా నిరవధిక సమ్మెలో భాగస్వాములైనారు. అదేవిధంగా వర్కర్లు లేకపోవడం పట్ల అమ్రాబాద్ మండలం మంజూరు గ్రామం బాలికల వసతి గృహంలో విద్యార్థులు పనులు చేస్తున్న దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి.

**.... పని భారం ఎక్కువ.... జీతం తక్కువ....**

డైలీ వర్కర్లు నిత్యం వసతి గృహాలకు వెళితే తప్ప విద్యార్థుకు కడుపు నిండుతుంది. అలాంటి డైలీ వేజ్ వర్కర్లను హాస్టల్ వార్డెన్లు తమ సొంత పనుల కోసం కొంతమంది ఉపయోగించుకుంటూన్నారని పలు ఆరోపణలు క్షేత్రస్థాయిలో వినిపిస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా ఎవరైనా విఐపిలు వస్తే డైలీ వేజ్ వర్కర్లను కూలీలుగా మలుచుకొని వాళ్లకు పని భారం మరింత పెరిగే విధంగా ఉన్నతాధికారులు చేస్తున్నారంటున్నారు. చాలీచాలని జీతాలతో ఇంకెన్ని రోజులు ఈ వెట్టి చాకిరని డైలీ వర్కర్లు ఆవేదన చెందుతున్నారు.

.... చాలీచాలని జీవితాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్నాం...

గత 15 ఏళ్ల నుండి జీతం పెరగదు, ఉన్న జీతం ప్రకారం కాకుండా జీవో 64 మా పాలిట శాపంగా మారిందని డైలీ వర్కర్లు ఆవేదన వ్యక్తం చెందుతున్నారు. గత 15 ఏళ్ల నుండి ప్రభుత్వాలు, పాలకులు మారిన మా జీవితాలు ఎక్కడ వేసిన గొంగ్గలి అక్కడే అన్న చందంగా మా బ్రతుకులు మారాయన్నారు. ఉన్న జీతం సక్రమౌగా ఇవ్వకుండా జీవో 64 జీవితంలో సడలింపు చేయడం ఎంతవరకు సమంజసం అని డైలీ వర్కర్లు ప్రశ్నిస్తున్నారు. మా సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకుంటే జిల్లాల, రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరవధిక సమ్మె మరింత ఉదృతం చేస్తామని ఈ సందర్భంగా వారు ఘాటుగా హెచ్చరిస్తున్నారు.

**... మా డిమాండ్లను పరిష్కరించాలి....**

1). 212 జీవనం తక్షణమే సవరించి 2014 నాటికి ఐదు సంవత్సరాల సర్వీస్ ఉన్న వారందరికీ పర్మినెంట్ చేయాలి. మిగిలిన వారందరికీ నల్గొండ జిల్లాలో టైం స్కేల్ విధానాన్ని పాటించాలి. ఔట్సోర్సింగ్ విధానం అమలు చేయరాదు.

2). జిల్లా కలెక్టర్ కేసుల ప్రకారం వేతనాలు చెల్లించాలి, అదేవిధంగా పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించుటకు ట్రెజరీలకు తగు ఆదేశాలు ఇవ్వాలి.

3). కొత్త మేనో వల్ల పెరిగిన పనిభారానికి అనుకూలంగా కార్మికుల సంఖ్యను పెంచాలి.

4). సర్వీసు ఎక్కువ చేసిన వారికి పూర్తిస్థాయిలో వేతనాలు చెల్లించాలి.

5). మరణించిన కార్మికుల కుటుంబాలకు డైలీ వర్గాలుగా నియమించాలి.

6). విద్యార్థులతో పాటు కార్మికులకు కూడా రెండు జతల యూనిఫామ్, ఐడి కార్డులు ఇవ్వాలి.

7). 12 నెలలకు వేతనాలతో పాటు దసరా, సంక్రాంతి, వేసవి సెలవులు ఇవ్వాలి.

8). మరణించిన కుటుంబానికి రూ. పది లక్షల ప్రమాద బీమా కల్పించాలి.

9). రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు చెల్లించాలి.

10). వేతనంతో కూడిన వారంతపు సెలవులు అమలు చేయాలని జిల్లా వ్యాప్తంగా డైలీ వేజ్ వర్కర్లు తమ డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని కోరుతున్నారు.






# భూ నిర్వాసిత రైతులకు తక్షణమే పరిహారం అందించాలి



**పరిహారం ఇప్పించే బాధ్యత మంత్రి జూపల్లి కృష్ణారావు తీసుకోవాలి, సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎస్ఎండి ఫయాజ్ డిమాండ్**

కొల్లాపూర్ సెప్టెంబర్ 13 (మనం న్యూస్ ) కొల్లాపూర్ నియోజకవర్గం లోని కోడేరు మండలం తీగలపల్లి గ్రామంలోని పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో భూములు కోల్పోయిన నిర్వాసిత రైతులు చేస్తున్న న్యాయబద్ధమైన పోరాటానికి సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎస్ ఎండి, ఫయాజ్ మాట్లాడుతూ నేడు తీగలపల్లి గ్రామంలో గత 13 రోజులుగా రైతులు స్వచ్ఛందంగా చేస్తున్న ఉద్యమానికి సిపిఐ జిల్లా పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని వారు చేస్తున్న దీక్ష శిబిరాన్ని సందర్శించి గత 12 సంవత్సరాలుగా భూములు కోల్పోయిన రైతులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న దాదాపుగా 48 ఎకరాల భూమి కోల్పోయిన70 కుటుంబాల రైతులకు ఆదుకునే బాధ్యత స్థానిక రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు గ్రామంలో కొంతమందికి మాత్రమే పరిహారం ఇచ్చి మిగతా కుటుంబాలను ఇవ్వక పోవడానికి గల కారణాలు ఏమిటో ప్రజాప్రతినిధులు వివరించాల్సిన అవసరం ఉంది ఈ గ్రామ రైతులు ఇప్పటికే అనేకసార్లు అనేక మంది ప్రజాప్రతినిధులకు ప్రభుత్వ అధికారులకు వినతులు రూపంలో మొరపెట్టుకున్న చివరికి కలెక్టరేట్ చుట్టూ తిరిగిన వారి సమస్యలు పరిష్కారం కాలేదు ఇప్పటికైనా సంబంధిత ప్రజాప్రతినిధులు అధికారులు తక్షణమే ఆ రైతులకు న్యాయం చేసే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని వారికి రావాల్సిన పరిహారాన్ని ఇవ్వకపోతే ఆ రైతులతో కలిసి పెద్ద ఎత్తున రైతు ఉద్యమాలను నిర్మించడానికి సిపిఐ కట్టుబడి ఉందని ఆయన వివరించారు ఎక్కడ ప్రాజెక్టుల్లో భూములు కోల్పోయిన నిబంధనల ప్రకారం భూమి తీసుకోవడానికి అంటే ముందే భూమికి భూమి ఇచ్చి మార్కెట్ రేటు కు మూడు రెట్లు ఎక్కువగా రైతులకు చెల్లించాలని నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని తుంగలో తొక్కి ప్రభుత్వాలు ఏమాత్రం న్యాయం చేయకుండా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు రాజకీయాలకి అతీతంగా తీగలపల్లి రైతులకు న్యాయం చేసే విధంగా కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు ఒక తీగలపల్లి కాదు జిల్లాలో ఉన్న ప్రాజెక్టుల్లో భూములు కోల్పోయిన ఇండ్లను కోల్పోయిన ఇలా అనేక రకాలుగా ప్రాజెక్టుల వల్ల నష్టపోయిన కుటుంబాలకు వ్యక్తులకు న్యాయం జరుగుటకై జరుగుతున్న ప్రతి పోరాటంలో సిపిఐ తన వంతు పాత్రను నెరవేస్తుందని ఫయాజ్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి,తప్పెట కిరణ్ కుమార్, చందు, ప్రజానాట్యమండలి నాయకులు,మధు నిర్వాసిత తీగలపల్లి రైతులు,శివ కురుమయ్య, పద్మ,ఎల్లమ్మ వేమయ్య, రైతులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




# అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి

మహబూబ్ నగర్, సెప్టెంబర్ 13 (మనం న్యూస్): జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండలం కల్లేపల్లి గ్రామ పంచాయతీకి చెందిన గడ్డం రమేష్(45) అనారోగ్యంతో మరణించారు.మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డిఅంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బండ శ్రీను, శ్రీనివాస్, అశోక్, నరేష్, మల్లేష్, ఈడ్గి బుచ్చయ్య గ్రామస్తులు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కళాభవన క్షేత్రంలో
# ఉర్దూఘర్ నిర్మాణం పనులు ఆపాలి

**రాష్ట్ర మంత్రి జూపల్లి. కృష్ణారావు కు, ప్రజావాణి భవన్ లో చిన్నారెడ్డి కి, రాష్ట్ర ఎస్సి, ఎస్ టి, విజిలెన్స్ కమిటి కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు పిర్యాదు సమస్య లు జటిలం కాకముందే పరిష్కరించాలని దళిత , బహుజన, బీసీ సంఘాల నాయకులు డిమాండ్**






మహబూబ్ నగర్, 13సెప్టెంబర్, (మనం బ్యూరో): సీఎం పేషీ ప్రజా భవన్ హైదరాబాద్ లో ఫిర్యాదు చేసిన దళిత బహుజన ప్రతినిధులు ప్రణాళిక కమిటీ స్టేట్ వైస్ చైర్మన్ ప్రజాభవనం ఇన్చార్జి జిల్లెల్ల చిన్నారెడ్డి, కి ఉర్దూఘర్ ను ఆపాలని శుక్రవారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అక్కడ నిర్మాణం జరిగితే సమస్య తీవ్రంగా ఉంటుందని సింగిరెడ్డి పరమేశ్వర్, గంధం నాగరాజులు జిల్లెల చిన్నారెడ్డి కి వివరించారు. చిన్నా రెడ్డి క్షుణ్ణంగా అనేక సమాచారాన్ని. తెలుసుకొని విన్నారు. ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ ఈ సమస్యను మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కు స్పందించి వెంటనే తదుపరి చర్యలు తీసుకో వాలని సూచించారు. హైదరాబాద్ లోని రవీంద్రభారతి లో రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును సింగిరెడ్డి పరమేష్ బృందం కలిసి ఉర్దూగర్ భవనం నిర్మాణా పనులు ఆపాలని నాయకులు డిమాండ్ చేసి సమస్య ను మంత్రి కి వివరించారు. మంత్రి జూపల్లి కృష్ణా రావు సానుకూలంగా స్పందించండి జరిగింది.

**పాలమూరు ఉర్దూ గర్ సమస్య ఎస్సి, ఎస్ టి కమీషన్ చైర్మన్ దృష్టి కి**

డా బి ఆర్ అంబేద్కర్ కళాభవన్ ప్రాంగణం లో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్ ఉర్దూ గర్ కు ఆయనే ప్రధాన కారణం అని ఆయన బి సి, ఎస్సి, ఎస్ టి ల మరియు మైనార్టీల మధ్య అపోహలు వచ్చే విదంగా వాళ్ళ చర్యలు, పనులు ఉన్నాయని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు వినతి పత్రం అందించి తెలిపారు. ఆ కళాభవనంలో ఎలాంటి నిర్మాణం జరుగకుండా జిల్లా కలెక్టర్ కి నోటీస్ జారీ చేసి అక్కడ ఎలాంటి నిర్మాణ పనులు జరగకుండా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో బహుజన సంఘాల ప్రతినిధులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కళాభవనం పరిరక్షణ సమితి చైర్మన్ సింగిరెడ్డి పరమేశ్వర్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మాజీ సభ్యులు గంధం నాగరాజు, బహుజన మహనీయుల శోభయాత్ర ఉమ్మడి జిల్లా కన్వీనర్ పాతూరు రమేష్, బీసీ సంఘర్షణ సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర నరసింహ, మాదిగ జాగృతి సంఘం జిల్లా కోఆర్డినేటర్ మొలకల పల్లి గోపాల్ మహారాజ్, గుమ్మడి శ్రీవల్లి తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం పాలమూరు జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీవల్లి, బాబు జగ్జీవన్ రామ్, కే వినయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

**ఉర్దూ గర్ నిర్మాణం ఆపే వరకు ఆందోళన ను ఉధృతం చేస్తాం**



అంబేద్కర్ కళాభవనం స్థలం లో ఉర్దూ గర్ నిర్మాణం ను ఆపేవరకు ఎస్సీ,ఎస్ టి,బీసీ సంఘాలు ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని సింగిరెడ్డి పరమేశ్వర్, ఎస్సి, ఎస్టీ విజిలెన్స్ కమిటీ మాజీ సభ్యులు గంధం నాగరాజు, పాతూరి రమేష్, ఎర్ర నరసింహ లు తెలిపారు. రోజువారీగా ఎక్కడి క్కక్కడ అన్ని సంఘాల నాయకులు అంబేద్కర్ కళాభవన్ స్థలం లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని కార్యక్రమాలకు సిద్ధం కావాలని వారు పిలుపు నిచ్చారు. ఈ సమస్య అందరిదని, మన ఆత్మ గౌరవ సమస్య అని తెలిపారు. నేడు అన్ని పిలుపు కార్యక్రమాలకు పట్టణం లో ఉండే అనేక సంఘాల ప్రతినిధులు హాజరు కావాలని వాళ్ళు కోరారు. కలిసి ఉందాం సమస్య ను పరిస్కారం అయ్యే దాక కదిలి పోరాడుదాం అని వారు అన్నారు.ప్రతీ సంఘం నాయకులు కదిలి రావాలని పిలుపునుచ్చారు.

---

# ఉర్దూ ఘర్ వద్దు.. అంబేద్కర్ కళా భవనం ముద్దు

**జిల్లా వ్యాప్తంగా పోరాటాలు చేస్తాం**
**=ప్రభుత్వం వెంటనే ఉర్దూ ఘర్ నిర్మాణం వెంటనే ఆపాలి**
**=మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ పదవీ నుంచి ఓబేదుల్ల కొత్వాల్ ను తొలగించాలి**
**డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కళభవనం పరిరక్షణ కమిటీ జెఎసి డిమాండ్**



హన్వాడ, 13సెప్టెంబర్, (మనం న్యూస్): హన్వాడ మండల కేంద్రంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కళా భవనం పరిరక్షణ కమిటీ( జేఏసీ) ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఆధ్వర్యంలో మండల కేంద్రంలో దళిత బహుజన సంఘాలు ప్రతినిధుల సమావేశం జరిగింది. దళిత ముస్లింల మధ్య చిచ్చు పెడుతున్న మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ పదవి నుండి తొలగించాలి. ఉర్దు ఎత్తివేయాలి అంబేద్కర్ కళాభవనం స్థలం రక్షణ కల్పించాలి దళిత బహుజన కుల సంఘాల డిమాండ్. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కళాభవనం ప్రాంగణంలో ఉర్దూ గర్ ఒక మత పరమైన అసాంఘిక కార్యక్రమాలు ముస్లిం మత సిద్ధాంతాలను ముస్లిం ప్రజలకు విద్యార్థులకు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడానికి 15 కోట్ల భవనం నిర్మించాలని ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. హాజుకు వెళ్లే వాళ్లకు విశ్రాంతి భవనాలు ఏర్పాటు చేయడానికి మసీదు కూడా కట్టాలని పదవి అహంకార పూరితతో దళిత ముస్లింలకు మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్న మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ వివిధ కోత్వాల్ నువెంటనే పదవి నుంచి తొలగించి దళిత ముస్లింల కు మధ్య ఐక్యతకు రాష్ట్ర ముఖ్యమంత్రి బాధ్యత తీసుకోకపోతే దళిత పక్షాన ఎవ్వరు లేనట్లు చేస్తున్నాం నుండి దళిత బహుజన కులాలు డిమాండ్ చేస్తున్నాయి. లేనిపక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని హెచ్చరిస్తున్నాం స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి దళితుల ఓట్లు బహుజనుల ఓట్లు వేయకుండా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని విధివిధానాలను ప్రజలకు తెలియజేస్తూ దళిత బహుజన ప్రజలచే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేసి బొంద పెడతాం అని హెచ్చరిస్తు పిలుపునిస్తున్నాం. ఏస్సీ, ఎస్ టి,బీసీ దళిత బహుజన కుల సంఘాలు ప్రతినిధులు డాక్టర్ అంబేద్కర్ కళాభవనం పరిరక్షణ సమితి చైర్మన్ సింగిరెడ్డి పరమేశ్వర్, పెద్దేల్లి జములయ్య ( టిఎంఆర్పిఎస్ ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, పాతూరి రమేష్, కాలే నరేందర్ జైభీమ్యువసేన గుమ్మడి శ్రీవల్లి బాబుజగజీవన్ రామ్, బాలకృష్ణయ్య (ఎమ్మార్పీఎస్) జిల్లా కార్యదర్శి, జె సిద్దు, పి. చంద్ర కిరణ్, కిందింటి యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.